

శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 10

సంచిక : 1

జ్యేష్ఠ పౌర్ణమి

జూన్ 29, 2026

**నేపథ్యం:**

**తత్వ చింతన**

పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం

## సంఘసేవ - ఉపాసన ఎందుకు, ఎలా చేయాలి?

ఈ సత్సంగములో శ్రీ సుబ్బరామయ్య సార్ నిష్కామ కర్మ మరియు ఉపాసన ఎందుకు, ఎలా చేయాలో వివరిస్తారు. సమాజ సేవ మనిషిలోని మల దోషాలను (రాగద్వేషాలు) తొలగించుకోవడానికి ఒక సాధనమని, కేవలం సేవ మాత్రమే సరిపోదని, మనస్సును స్థిరపరచడానికి ఉపాసన అత్యంత ఆవశ్యకమని సూచిస్తారు. భగవంతుని లీలలను స్మరించడం లేదా నామస్మరణ చేయడం ద్వారా చంచలమైన మనస్సును అదుపు చేయవచ్చని శ్రీ సార్ తెలుపుతారు.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

మన్నాథః శ్రీ జగన్నాథః మద్గురుః శ్రీ జగద్గురుః ।

మమాత్మా సర్వభూతాత్మా తస్మై శ్రీ గురవే నమః ॥

తాత్పర్యం: నా నాథుడు ఈ జగత్తుకే నాథుడు, నా గురువు ఈ జగత్తుకే గురువు. నాలో ఉన్న ఆత్మ అన్ని ప్రాణుల యందు ఉంది. అట్టి సర్వవ్యాపి అయిన పరమాత్మ స్వరూపుడైన శ్రీ గురునకు నమస్కారము.

## విషయ సూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| భక్తుల అనుభవాలు | 10 |
| శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు | 19 |
| సార్ సత్సంగం | 29 |
| మహాత్ముల వాక్యాలు | 31 |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి






సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

# సంపాదకీయం

ఓం సాయిరాం

మనం మన బుద్ధిశక్తి, ఆలోచనా శక్తి, శారీరక శక్తితో ఎన్నో ఘనకార్యాలు చేస్తుంటాము. వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు, “ఇదంతా ఎంత చక్కగా చేశాం!” అనిపిస్తుంది. ఎవరైనా గొప్ప విజయాలు సాధిస్తే, మనం కూడా అలా చేయగలమని సిద్ధాంతీకరిస్తాము. ఒకవేళ ఎవరైనా అనుకున్నది సాధించలేకపోతే, వారు చేసిన ప్రయత్నంలో ఏదో లోపం ఉందనీ, అందుకే విఫలమయ్యారనీ విశ్లేషిస్తాము. కానీ, వీటన్నింటికీ మూలకారణం ఈ సృష్టి - ప్రకృతి లో మనం భాగము అవటమని, మనం (బ్రతికి) చైతన్యముతో ఉండటమనీ, అందుకు మనకు తెలిసిన భాషలో ‘ఊపిరి’ అవసరమనీ మనం తరచూ మరిచిపోతుంటాము. ఒకవేళ గుర్తుకొచ్చినా, ఆ ఊపిరిని మనమే పీలుస్తున్నామనే భ్రమలో ఉంటాము. కానీ, ఊపిరి తనంతటతానుగా ఆడుతూనే ఉంటుంది. కాస్త ఆలోచిస్తే, మనం కేవలం మన ప్రయత్నంతోనే ఊపిరి పీల్చలేమని అర్థమవుతుంది. అందువలననే, ఆ ఊపిరిని నడిపిస్తున్న అదృశ్య శక్తిని ‘ప్రాణము’ లేదా ‘భగవంతుడు’ అంటాము. భగవంతుని సృష్టిలో కొన్ని పనులు మన బుద్ధిబలంతో గాక, మన ప్రమేయం లేకుండానే సాగేలా ఏర్పాటు చేయబడ్డాయి. "అలాంటప్పుడు భగవంతుడిని ఎందుకు తలవాలి?


మనకున్న తెలివితేటలతో బ్రతికేయవచ్చు కదా!" అని కొందరు అనుకుంటూ ఉంటారు.

ఉదాహరణకు, మనం బ్రతుకుతెరువు కోసం మనకున్న విద్యతో, శక్తితో నలుగురికీ ఉపయోగపడే సేవనో లేదా వస్తువునో అందించి, వారు ఇచ్చే డబ్బుతో జీవిస్తుంటాము. వ్యాపారంలో కానీ, ఉద్యోగంలో కానీ రాణించాలంటే నలుగురికీ ఉపయోగపడేదేమిటో తెలుసుకుని అది చేయాలి. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని **ఆఫీస్‌లో లీడర్లు ఒక ప్రణాళిక (Plan) తయారు చేస్తారు. ఆ ప్రణాళికను అర్థం చేసుకుని, దానికి అనుగుణంగా పనిచేసే ఉద్యోగులకు ఉన్నత పదవులు, బహుమతులు దక్కుతాయి.** అంటే, నాయకుడు వేసిన ప్రణాళికను నెరవేర్చడానికి మనం కృషి చేస్తే మనకే లాభం చేకూరుతుంది. అలా చేయలేని ఉద్యోగులు ఉన్నత అవకాశాలను పొందలేరు.

ఇంతకు ముందు చెప్పుకున్నట్లుగా, మనం బ్రతికి ఉండటానికి మన ఊపిరి కారణమైతే, ఆ ఊపిరి అలా జరగాలని శాసించిన ప్రకృతి, అట్టి ప్రకృతిని శాసించే చైతన్య రూపుడైన భగవంతుడే సృష్టికి మూలకారణం. మన ఒక్కరికే కాదు, సకల జీవరాశుల మనుగడకూ ఆయనే కారణం. మన జీవితకాలంలో మనం హాయిగా ఉండాలంటే మనం చేయాల్సింది ఒక్కటే. మన ప్రాణాన్ని నడుపుతున్న భగవంతుని ప్రణాళికను అర్థం చేసుకుని, దానికి అనుగుణంగా జీవించటమే! "సరే, భగవంతుని ప్రణాళికను అర్థం

చేసుకుంటాం, కానీ మరి మనకున్న తెలివితేటలను ఉపయోగించవద్దా?" అనే సందేహం రావచ్చు. ఇక్కడ గ్రహించాల్సిన విషయం ఏమిటంటే.. భగవంతుడు-ప్రకృతి ఇచ్చిన ఆ తెలివితేటలతోనే తృప్తి, శాంతి, ఆనందంతో జీవించాలి అంటే ఏమి చేయాలి? మన ప్రకృతి ఏమిటి? భగవంతుడు మనను ఎలా సృష్టించాడు? ఏ విధంగా మన తెలివితేటల్ని, నడవడిని గడిపితే ఆనందం లేదా దుఖం వస్తుంది? మనం భాగమైన / మనను శాసించే ప్రకృతి, భగవంతుడు యొక్క తత్వం / ప్రణాళిక ఎరుక ఎలా కలుగుతుంది? అనేవి అన్వేషించాలి. లేదా అన్వేషించి - అనుభవపూర్వకంగా జీవనము గడిపిన వారిని అనుసరించాలి. అంటే ఈ ప్రశ్నల సమాధానమునకై భగవంతుని / అందులో భాగం అయిన ప్రకృతి యొక్క తత్వం/ప్రణాళిక ఏమిటి? సమాధాన పడిన వారి జీవన సందేశం ఏమిటి ? అని తెలుసుకొని మన ఆలోచనలను, తెలివితేటలను, జీవనాన్ని ఆ ప్రణాళిక అనుసారంగా గడపాలి / ఆ ప్రణాళికకే సమర్పించగలగాలి! అలా సమర్పించిన తర్వాత, ఊపిరిని నడుపుతున్న ఆ భగవంతునకు మన సమర్పణమే మన తెలివితేటలను సైతం సక్రమ మార్గంలో నడిపిస్తుంది.

ఈ ప్రయాణం ఎలా ఉంటుందంటే.. మనము అని గిరి గీసుకున్న శరీరము, మనస్సు పరిధులు విస్తారం అవుతూ, "మన" ఆనందం కోసమే ఈ శరీరంతో పదిమందికీ ఉపయోగపడే పనులు చేస్తూ, ఆ పదిమందిలో ఉన్న భగవంతుడిని సేవిస్తూ మనం ఆనందాన్ని పొందుతాము. అలా చేస్తూ




ఉంటే, అంతటా నిండి ఉన్నది భగవంతుడే అన్న సత్యం బోధపడుతుంది. అప్పటివరకు మన పరిధి (కంట్రోల్) లో లేని ఎన్నిటితోనో, ఎందరితోనో ముడిపడి ఉన్న ఆనందం ఏ కండిషన్ లు అవసరం లేకుండా/ ఏ కండిషన్ లలో నైన సర్వదా మనతోనే / మనమై / ఇంకా మనము - ఈ సృష్టి వేరుగా కాక ఆ సత్-చిత్- ఆనంద స్వరూపమే అయి ఉంటుంది అని అనుభవజ్ఞులు అయిన మహాత్ములు అందరూ తెలిపారు. ఆ మార్గదర్శనము అందు కొంటూ - సమర్పణము చేసుకొన్న మరెందరికో అదే అనుభవము ఇచ్చారు / కలిగింది.

మన ప్రతి చర్యకూ కార్యకారణం భగవంతుని నిర్దేశమే! ఈ తత్వజ్ఞానాన్ని అలవర్చుకుని ఆచరణలో పెడితే ఒక సత్యం బోధపడుతుంది: "అన్ని ప్రేరణలకు భగవంతుడే కారణం. మనం చేయవలసిందల్లా మన బుద్ధిశక్తులతో ఆ భగవంతుని స్మరించటమే." స్మరణ ఉన్నచోట భగవంతుని సన్నిధి, అనుభవం ఉంటాయి. స్మరణ లేనిచోట భగవంతుని ఉనికి మనకు అనుభవంలోకి రాదు; అందుకే ఆయనే (ఆనందం) ఉన్న స్థానంలో దుఃఖం కనబడుతుంది. ఎప్పుడైతే మళ్లీ స్మరణ మొదలు పెడతామో, ఆ దుఃఖం మన భ్రమ, సృష్టి ఆ స్థానంలో కూడా ఉన్నది భగవంతుడే అని తెలిసి ఆనందం వెల్లివిరుస్తుంది.









**ఒక ఉదాహరణ:**

శ్రీ గురుచరిత్ర అంతా నామధారక, సిద్ధుల సంవాద రూపంలో సాగుతూ సద్గురు లీలలను వివరిస్తుంది. మొట్టమొదటి అధ్యాయంలో నామధారకుడు తనకు ఎన్నో కష్టాలు, ఇబ్బందులు ఉన్నాయని బాధపడుతూ, "శ్రీ గురుడు నన్నెందుకు రక్షించడం లేదు?" అని మానసికంగా ప్రశ్నిస్తుంటాడు. అతని కష్టాలు ఏమై ఉంటాయా? అని మనం ఊహిస్తే.. అనారోగ్యం, సరైన ఉద్యోగం లేకపోవడం, ధనాభావం, మానసిక అసంతృప్తి, నివాసం లేకపోవడం, సమాజంలో గౌరవం లోపించడం లేదా మోక్షం రావడం లేదన్న బెంగ.. ఇలా ఏవైనా అయి ఉండవచ్చు. అయితే, సిద్ధుని దర్శనంతో, శ్రీ గురు లీలా శ్రవణంతో, దానిపై అచంచలమైన ఆసక్తితో చివరి అధ్యాయం నాటికి నామధారకుడు నిరవధిక ఆనంద స్థితి/ సమాధి స్థితిని పొందుతాడు. అక్కడ నామధారకుడి కష్టాలన్నీ మాయమై పోయాయని ఎక్కడా చెప్పలేదు. కాని (నిరంతర ఆనందం అనుభవమయ్యే) అతని మానసిక పరిణితికి ఇంక ఆ (కష్ట-సుఖముల) ప్రస్తావన అప్రస్తుతము. లేనే లేదు! ఒక కలలో మనం ఎంతో ఇబ్బంది - కష్టములలో ఉంటే కల నుండి బయటకు వచ్చి హాయిగా ఉన్నప్పుడు కల అప్రస్తుతం అయినట్లు. దీనిని మనం రెండు రకాలుగా అర్థం చేసుకోవచ్చు. 1. నామధారకుడు గురుస్మరణంలో ఉండటంలో ఆనంద స్థితిలోనే ఉంటూ, పుణ్య విశేషంచే భౌతిక స్థాయిలో శ్రీగురుని కష్టాలన్నీ దయవల్ల తీరిపోయాయి. 2. కష్టాలు ఉన్నప్పటికీ, నిరంతర శ్రీ గురు స్మరణ వలన లభ్యమైన ఆనంద స్థితిలో వాటి

తాకిడి అతని మనస్సును ఇంక స్పృసించ లేదు. గురు స్మరణ మనను కర్తవ్యోన్ముఖులని చేసి, కష్టాలను అధిగమించే ధైర్యాన్ని ఇస్తుంది. అంతటా ఉన్నది శ్రీ గురుడే అని గ్రహించి, సమర్పణము చేయునప్పుడు మనం చేయవలసిన పనులను, నెరవేర్చవలసిన బాధ్యతలను ఆ స్మరణే మనచేత చేయిస్తుంది.

శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్ లో వ్రాసినట్లు శ్రీ సిద్ధారూఢ స్వామి (హుబ్లీ) వారు చెప్పిన మాటలు ఇక్కడ మనకు చక్కటి ఆధారం: "నా పూర్వకర్మలే నన్ను వీరికి బిడ్డను చేశాయి. నా కర్మలే శత్రుమిత్రులను సృష్టించాయి. నా కర్మలే నా శత్రువు కనుగుడ్డు ద్వారా ప్రవేశించి, అతని హృదయాన్ని ప్రేరేపించి, నా యెడల చెడుగా ప్రవర్తించేలా చేశాయి. వారు నా శత్రువులు అని నేను భావించడం అజ్ఞానమే; వారు నిర్దోషులు. నా పూర్వకర్మలే ఇందుకు కారణమనే ఎరుకను ఒక్క క్షణం కూడా ఏమారకుండా ఉంచుకుంటే, ఇక శత్రుమిత్రులు అనేవారే ఉండరు."

అలాగే, ప్రతి సన్నివేశాన్ని విశదీకరిస్తూ ఆ పరిస్థితులలో శ్రీ వెంకయ్య స్వామి మనచేత ఎలా పనులు చేయిస్తున్నారు అనేది శ్రీ సుబ్బరామయ్య గారు ఎంతో తార్కికంగా (Logically) నిరూపించేవారు. అంటే, మనల్ని కూడా ప్రతి విషయంలోనూ భగవంతుని హస్తాన్ని చూడటం నేర్చుకోమని వారు మార్గనిర్దేశం చేస్తున్నారు.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

గురుమధ్యే స్థితం విశ్వం విశ్వమధ్యే స్థితో గురుః |

గురుర్విశ్వం నచాన్యోస్తి తస్మై శ్రీ గురవే నమః ||

భావం: ఈ సమస్త విశ్వం గురువులోనే ఇమిడి ఉంది. అలాగే, ఈ విశ్వమంతటిలోనూ గురువే నిండి ఉన్నారు. గురువుకు, విశ్వానికి ఎటువంటి భేదమూ లేదు. గురువే విశ్వరూపుడు. అటువంటి గురుదేవునికి నా నమస్కారములు.

ఆ సద్గురుడు శ్రవణ, మనన, నిదిధ్యాసనలతో నిరంతరం ఆయనను స్మరించే భాగ్యాన్ని మనకు ప్రసాదించాలని, తద్వారా ఈ జగత్తు అంతా ఆయన దివ్య లీల అని అనుభవపూర్వకంగా తెలుసుకుని, ఆయన సేవలో మన జీవనం భాగము కావాలని విశ్వ గురుని ప్రార్థిద్దాం!

## భక్తుల అనుభవాలు

ఓం సాయిరాం

**పాఠము 1: దక్ష అనే సంస్కృత పదానికి శ్రద్ధ అని అర్థము. మనకు ఎవరిపై శ్రద్ధ ఉంటుందో వారికి మన భావం వ్యక్తం చేసుకునే పద్ధతే ప్రదక్షిణలు చేయడం, దక్షిణ సమర్పించడం.**

స్వామివారు తననుకానీ తనపాదములను కానీ ఎవ్వరినీ తాకనిచ్చేవారు కాదు. వారి పదిమంది సేవకులలో ఎప్పుడూ ముగ్గురికి మాత్రమే వారిని తాకేందుకు అనుమతించేవారు. వారికి పూజలు చేయనివ్వరు. వారికి ప్రదక్షిణలు చేస్తుంటే ఒకేఒక్క ప్రదక్షిణచాలని చెప్పేవారు.

దక్ష అనే సంస్కృత పదానికి శ్రద్ధ అని అర్థము. మనకు ఎవరిపై శ్రద్ధ ఉంటుందో వారికి మన భావం వ్యక్తం చేసుకునే పద్ధతే ప్రదక్షిణలు చేయడం, దక్షిణ సమర్పించడం. మన శ్రద్ధను చూరగొన్న వారిని గూర్చి ఎంత తెలుసుకున్నా తనివితీరదు. వారిపై నిజమైన ప్రీతిగలవారు వారి మనస్సంతా తమ ప్రీతిపాత్రుల చర్యలను, మాటలను తలుచుకుంటూ హృదయమంతా వారి ధ్యాసతో నింపుకొని పులకించిపోతారు. ఇట్టి మన అంతరంగాల బాహ్య ప్రకటనే ప్రదక్షిణ. ఈ విధంగా మన మనస్సులు వారి చుట్టు పరుగులు తీసేట్లు చేసుకోండని, అప్పుడొక్క ప్రదక్షిణచేసినా చాలని శ్రీస్వామివారు అలా అనేవారు.

నెల్లూరు వాస్తవ్యులు చెరుకూరు రాజమ్మగార్కి ఒకప్పుడు అపెండిసైటిస్ ఆపరేషన్, అటు తర్వాత కొన్ని సంవత్సరములకు ట్యూబెక్టమీ ఆపరేషన్ (బిడ్డలు లేకుండా) చేశారు. 1985 లో కడుపులో మంట, అన్నం తింటే డోకు, ఎప్పుడూ తలనొప్పి. 'కడుపులో గడ్డ వుంది. ఆపరేషన్ చేయాల'న్నారు డాక్టర్లు. మూడోసారి పొట్ట కోయడమంటే భయపడి బంధువుల సలహా మీద శ్రీస్వామివారి సమాధిని దర్శించి దీక్షగా రోజుకు 108 ప్రదక్షణలు చేస్తూ తన కాలాన్ని లౌకికమైన కబుర్లతో గడపకుండా శ్రద్ధగా శ్రీస్వామివారిని స్మరిస్తూ ఆశ్రమ పనులలో సహకరిస్తూ సేవించింది. అన్నం చూస్తేనే వాంతివచ్చే ఆమె సమాధి దర్శనం చేసినది మొదలు మామూలుగా అన్నం తినటం మొదలు పెట్టింది. ఐదవరోజు శ్రీస్వామివారి

సేవకురాలు స్వర్గీయతులశమ్మగారు స్వప్నంలో కనిపించి ఆల్వారుగడ్డ తినమని చెప్పింది. అమె అలానే తినింది. ఆరోగ్యం బాగుపడిరది. కాని శ్రీస్వామివారు ఇంటికి పొమ్మని చెప్పలేదు, కనుక పోలేదు. ఒకరోజు శ్రీస్వామివారి సమాధిని పూజించే నాగయ్యగారు ఆమెకు స్వప్నంలో ‘నీకు జబ్బులేదు. ఎప్పటికీ ఆరోగ్యంగా వుంటావు’ అని చెప్పారు. కానీ ఇంటికి వెళ్ళమని చెప్పలేదని ఆమె పోలేదు. అటు తర్వాత రెండు రోజులకు మరొక స్వామి సేవకుడు స్వప్నంలో కన్పించి ‘నీకు జబ్బులేదు. ఈ మందాకు నీవు ఎవరికి ఇచ్చినా వారి జబ్బు కూడా పోతుంది’ అని ఒక ఆకును ఆమెకు ఇచ్చారు. అంతటితో ఆమె ఇంటికి వెళ్ళింది. వెంటనే అంబేద్కర్ సంస్థలో ఆమెకు నెలకు రూ.500/- లు సంపాదించుకొనే గుడ్డలు కుట్టే ఉద్యోగం లభించింది. ఆమెకు ఆరోగ్యమేకాకుండా భుక్తిని కూడా ప్రసాదించారు శ్రీస్వామివారు.

**పాఠము 2: దైవము, గురువు, సత్పురుషుల ఎడల మన హృదయములో గల పూజ్యభావము, ప్రేమ, శ్రద్ధలను వ్యక్తం చేసేందుకు సమర్పించేదే దక్షిణ. సంస్కృతంలో దక్ష అంటే శ్రద్ధ అని అర్థము. మన హృదయాలలో అట్టి పూజ్యభావము లేకుండా బాహ్యంగా సమర్పించబడిన దక్షిణ ఎంత పెద్ద మొత్తమైనా నిరర్థకమే. మన హృదయాలట్టి పూజ్య భావముతోను ప్రేమతోనూ నిండియున్నప్పుడు మన కానుకెంత చిన్నదైనా స్వీకరించే వారికదెంతో గొప్పదిగా వుంటుంది.**

అందుకే గీతలో ‘భక్తితో సమర్పించిన పత్రం పుష్పం, ఫలం, నీరు…… నేను ప్రీతితో స్వీకరించుచున్నాను అని’ శ్రీకృష్ణ భగవానుడు చెప్పాడు.

**సర్వాన్ని నడిపేది ఆ భగవంతుడేనని, ఆయనే భక్తపాలన కొరకు ప్రజలకు ధర్మబోధ చేయుటకు వివిధ మహాత్ముల రూపంలో భూమి పై అవతరిస్తుంటారని గుర్తించడమే శ్రద్ధాపూర్వకమైన భక్తి. ఈ సత్యాన్ని తమ భక్తులు గుర్తించగలందులకే శ్రీస్వామీవారు అప్పుడప్పుడూ తమ భక్తుల నుండి దక్షిణ కోరి తీసుకునేవారు.** దానికితోడు ఒక్కొక్క భక్తుని పరిస్థితిని బట్టి ఆయన కోరే దక్షిణకు మరెన్నో అర్థాలు, ప్రత్యేకతలు గూడా ప్రకటమౌతాయి.

జనవరి 1980 లో తులశవ్వను పదకొండు దుప్పట్లు దక్షిణగా సమర్పించమన్నారు శ్రీస్వామివారు. శ్రీ సాయి కూడా ఆధ్యాత్మిక సత్యాలను బోధించదలచినప్పుడు దక్షిణ కోరడం ద్వారా వారు వదలవలసిన దుర్గుణాల సంఖ్యను తెలిపేవారు. శ్రీస్వామివారు తులశవ్వ నుండి కోరింది 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలు, మనస్సు మొత్తం 11. ఆత్మజ్ఞానాన్ని ఆవరించి బ్రహ్మం నుండి మనలను పరిమితులుగా చేసియున్న ఈ 11 ఆవరణలను (దుప్పట్లను) తనకు సమర్పించి బ్రహ్మంతో ఐక్యమవమని శ్రీస్వామివారి భావం కాబోలు!

**పాఠము 3: సాధన ద్వారా సద్గురు కృపను పొంది, వారి అనుగ్రహం వలన ఆత్మజ్ఞానం పొందిన మహనీయులే సిద్ధ పురుషులు. శాస్త్రాలలో భగవంతునకు చెప్పబడ్డ సర్వజ్ఞత్వం, సర్వసమర్థత, సర్వ వ్యాపకత్వం అట్టివారిలో సంపూర్ణంగా ప్రకటమవడం భక్తులకు అనుభవైకవేద్యము. ఇట్టి మహనీయులు ప్రపంచంలో ఎక్కడ ఏమి జరుగుతున్నదో అనుక్షణము తెలుసుకుంటూ అద్భుతరీతిన తమ భక్తులను అనేక సంకటముల నుండి రక్షిస్తుంటారు.**

గొలగమూడి వాస్తవ్యులు యస్.కె. మస్తాన్ అనే ముస్లిం భక్తుని తండ్రి ఒకరోజు షికారుగా బయటికి వెళ్ళాడు. అతడు వెళ్ళిన కొద్దిసేపట్లో బ్రహ్మాండమైన వర్షము కురిసి వెల్లువలు అయ్యాయి. ఇంటి నుండి బయటికి వెళ్ళిన వృద్ధుడు మూడు రోజులవరకు తిరిగి రాలేదు. ఆయన కోసం అన్నిచోట్ల వెతికారు. ఆయన ఆచూకీ చెప్పమని శ్రీస్వామివారిని అర్థించారు. 'ఆయన వేషం మార్చుకున్నారు. రేపు పంజరం తెస్తారు.' అని స్వామివారు చెప్పారు. ఆ మాటలు వారికి అర్థం కాలేదు. తెల్లవారి చెర్లో ఎవరో ఒక మనిషి శవము ఉందని తెలిసి వెళ్ళి చూచారు. ఆ శవము యొక్క మాంసము అంతా చేపలు తినగా కేవలము ఎముకలు మాత్రము ఉన్నాయి. ఆ ఎముకల పంజరమునకున్న గుడ్డలను బట్టి ఆయనే వారి తండ్రి అని గుర్తించారు. ఆ ఎముకల పంజరము తెచ్చి వారి సాంప్రదాయానుసారంగా సమాధి చేశారు.

'ఆయన వేషం మారింది.' అని శ్రీస్వామివారు చెప్పడంలో ఆయన చనిపోయి మరొక దేహము దాల్చాడని, పంజరము తెస్తారంటే ఎముకల గూడు మాత్రమే దొరుకుతుందని శ్రీస్వామివారు చెప్పిన మాటలకర్థం తెలిసింది.

శ్రీస్వామివారు తన బృందంతో చిట్టేపాళెంలో ఉన్నారు. ఆ సమయంలో గొలగమూడిలో ఉన్న స్వామిభక్తులు కొఙ్ఞికూటి బుజ్జయ్యకు అనారోగ్యంగా ఉండి పథ్యం ఉండవలసి వచ్చింది. కనుక శీ స్వామివారి చెంతకుపోతే

పథ్యంకుదరదని పోలేదు. 'నాకు సత్కాలక్షేపము చేసేందుకు ఎవరూలేరు. శ్రీస్వామి సేవకుడైన రామనాయుడు నాచెంత వుంటే మంచి మాటలు చెబుతూ ఉండేవాడు. ఈ గ్రామంలో నాకు ఎవ్వరూ అలాంటి తోడు లేరు' అని మనసులో శ్రీస్వామివారిని స్మరించి బాధపడ్డారు. అదే సమయంలో శ్రీస్వామివారు రామనాయుణ్ణి గొలగమూడికి వెళ్ళమని ఆజ్ఞాపించారు. నిత్యము తనను వారివెంటుంచుకొనే శ్రీస్వామివారు ఇలా ఎందుకు పొమ్మన్నారో తనకు అప్పుడు బోధపడలేదు. అతడు వెంటనే వెళ్ళి బుజ్జయ్యను కలుసుకొన్నాక శ్రీస్వామివారు పంపిన కారణము తెలిసింది.

**పాఠము 4: మనలోని దుర్గుణాలే భక్తిమార్గంలో ముండ్లమండలు**

మునికూటి రామయ్య (మహిమలూరు) గారింటిలో శ్రీస్వామివారు ఉండగా ఆ గ్రామస్థులు వారి ఇండ్లకు రమ్మని ఆహ్వానించారు. 'దారిలో ముండ్లమండలేసి బిగించారు. వచ్చేదానికి వీలులేదు' అన్నారు శ్రీస్వామివారు. మనలోని దుర్గుణాలే భక్తిమార్గంలో ముండ్లమండలు అని శ్రీస్వామివారి భావం కాబోలు!

**పాఠము 5: సద్గురువులెన్నడూ పరాచికాలాడరని, ఏ బలమైన కారణం లేకుండా వారు మనల్నేమీ ఆదేశించరని గుర్తుంచుకొని వారు చెప్పినట్లు చేసిన భక్తులు ఎంతగానో సుఖపడతారు. సద్గురు సేవలో యిష్టా యిష్టాలు త్యజించడమే నిజమైన త్యాగము, సాధన!**

ఒకనాడు కొమరగిరి రమణయ్య, సుబ్బారెడ్డి, స్వామి గుండానికి కట్టెలు కొట్టేందుకు పోతున్నారు. రాత్రివేళ లాంతరు తీసుకుపొమ్మని 3,4 సార్లు

మరీ మరీ చెప్పారు  శ్రీస్వామివారు.  శ్రీస్వామివారు చెప్పారు కనుక వారు లాంతరు తీసుకొని వెళ్ళారు. ఒక చెట్టుక్రింద నీడన పెద్ద నాగుపాము చుట్టవేసుకొని పడుకొని వుంది. లాంతరు వెలుతురు చూచి చెట్టులోనికి పోయింది.  శ్రీస్వామివారు మనపై కరుణించి కాపాడాలని చూచినా మనకు వారి మాటపై విశ్వాసము లేనప్పుడు వారి ఆజ్ఞమేరకు తు.చ. తప్పక నడుచుకోలేనప్పుడు మన ఆపదలు మనకు తప్పవు. సద్గురువులెన్నడూ పరాచికాలాడరని, ఏ బలమైన కారణం లేకుండా వారు మనల్నేమీ ఆదేశించరని గుర్తుంచుకొని వారు చెప్పినట్లు చేసిన భక్తులు ఎంతగానో సుఖపడతారు. సద్గురు సేవలో యిష్టా యిష్టాలు త్యజించడమే నిజమైన త్యాగము, సాధన!

చలమానాయుడు అనే ఒక భక్తుణ్ణి  శ్రీస్వామివారు ఒకసారి ‘అయ్యా! ఎక్కడికీ పోకుండా నా దగ్గరవుండు’ అని ఆదేశించారు. తన అలవాటు ప్రకారం తన స్నేహితుని ఇంటికి వెళ్ళాడు. ఆయన పూర్తి నిషాలో వుండి ఇతని చెంప మీద ఒక్క చరుపు చరవడంతో చలమానాయుడు క్రింద పడ్డాడు. రెండు పండ్లూ ఊడిపోయాయి. మెడ కూడ వాచింది. శ్రీస్వామివారి ఆజ్ఞలోని లోతు అతనికి అప్పుడర్థమైంది.

**పాఠము 6: శ్రీస్వామివారి యందు పూర్ణ విశ్వాసము గల్గి వారిని నిత్యము భక్తితో స్మరించేవారు, తమ కష్టాలను గూర్చి వారికి విన్నవించ నక్కరలేదు. ఆ సర్వజ్ఞమూర్తికి తెలియనిదేమున్నది. అవసరమైనప్పుడు తమ బిడ్డలకేది చేయాలో  వారికి తెలుసు. మన అభ్యర్థన లేకుండానే వారు మన బాధలకు**

**నివారణోపాయం సూచించి, ఆ బాధలు తొలగించిన సన్నివేశాలు కోకొల్లలు.**

ఉదా:- ఒకప్పుడు  శ్రీస్వామివారు శ్రీరామయ్యకు జాబు వ్రాయించారు. అందులో 'ఆవుల లక్ష్మీనరుసు ఇంటికి ఎదురుగా వున్న శ్రీరామయ్యగారి ఇంటి ఆవరణలో వుండే పీనుగుల పాతర ఎత్తి వేసుకోవాలి' అని వ్రాయించారు. వారచ్చట త్రవ్వి చూస్తే నిజంగానే ఎముకలు, బొగ్గులు బోలెడున్నవి. అవి త్రవ్వి తీసివేశాక వారింట్లో అప్పటి వరకు తాండవించిన అనారోగ్యము, మనస్పర్ధలు మొదలగు బాధలు పోయి శాంతి లభించింది.

**పాఠము 7: భక్త సంరక్షణే తన పరమ కర్తవ్యంగా తలచిన  శ్రీస్వామివారు నిర్నిద్రులై అహర్నిశలు ఏమరుపాటులేక భక్తపాలన చేయుచున్నారు. మనకు రానున్న కష్టాలను తప్పించుకొనే మార్గం సూచించడమేగాక, ఆ సూచనలు మనం పాటించేటట్లు మరలా మరలా మనను కన్నతల్లి కంటే ఎక్కువ ప్రేమతో హెచ్చరించేవారు. వారా సూచనలు పాటించడంలో అడ్డంకులు వస్తే తిరిగి శ్రీస్వామివారే వాటిని తీర్చవలసి వచ్చేది.**

ఉదా:- ఇనుకుర్తి వాస్తవ్యులు కారి రామస్వామిగారికి ముక్కులోంచి, నోటనుంచి రక్తము పడేది. డాక్టర్లవల్ల నయము కాలేదు. స్వామి దగ్గరకు వచ్చాడు. 'రేపు లేదు యెల్లుండికి పోతుంది. 44 రోజులలో గండం వుంది పోతుంది. 72 సంవత్సరాల రెండు నెలల ఆయుస్సు. తిరుపతి, కంచి, తిరువళ్ళూరు పోయి ప్రతి చోట స్నానం చేసి, టెంకాయ కొట్టి, నిద్రచేసి రావాలి' అని  శ్రీస్వామివారు చీటి వ్రాయించి యిచ్చారు.  శ్రీస్వామివారు చెప్పినట్లే రెండవరోజుకు నోటినుంచి రక్తం పడడం నిలిచిపోయింది.


అప్పుడప్పుడూ శ్రీస్వామివారి దర్శనం చేసుకొనేవారు. కానీ తిరుపతి, తిరవళ్ళూరు, కంచికి యాత్ర పోవటం మరచిపోయాడు. శ్రీస్వామివారు తలుపూరులో వుండగా వారిని దర్శిస్తే వెంటనే ఎవరివద్దన్నా అప్పుతీసుకోనైనా (డబ్బులు లేకుంటే) యాత్రపొమన్నారు. అలాగే అప్పు తీసుకుని ఇంటికెళ్ళకుండానే యాత్ర వెళ్ళాడు. తిరిగి వచ్చాక కసుమూరు మస్తానయ్య దర్గాను దర్శించడానికి వెళ్ళాడు. దర్గా వెనుకనున్న మెట్ల వద్ద పెద్ద నాగుపాము హఠాత్తుగా అడ్డగించింది. భయంతో కళ్ళు మూసుకొని శ్రీస్వామివారిని ప్రార్థించాడు. కళ్ళు తెరిచేలోపల పాము వెళ్ళిపోయింది. మరురోజు శ్రీస్వామివారి దగ్గరకొచ్చి నమస్కరించిన వెంటనే 'నిన్నటితో నీ 44 రోజుల గండం పోయిందిగదా' అన్నారు శ్రీస్వామివారు. ఈ విధంగా తనప్రేమను భక్తులకెరుక పరచి వారి భక్తి విశ్వాసాలను పెంపొందజేసేవారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాష్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఓం గురుభ్యోనమః

# శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

శ్రీ సాయినాథాయ నమ:

గొలగమూడి

26-07-2000

పూజ్య గురుబంధువు లక్ష్మక్క గారికి పె. సుబ్బరామయ్య నమస్కారములు. నిన్న **"<u>నీ ఆలోచనలన్నీ నీ అహంకారమే</u>"** అన్నారు. ఈ రోజు మరొక మహామంత్రం బోధించారు. **"నీవు మనుషుల్లోకి పోయి వచ్చారు, నీవు పోసే జావ (సేవ) వద్దుపో"** అంటుళ్ళాయ్య.

మనుషుల్లోకి పోవడమంటే - ఎవరిని గురించి, ఏ ఆలోచన వచ్చినా (మంచిగానీ, చెడుగానీ) నేను మనుషుల్లోకి పోయినట్లే గదా!

నా సేవ శ్రీ స్వామి వారు అంగీకరించాలంటే నేను ఈ పాడుమనసును ఎంత జగత్తగా వళ్ళు దగ్గర పెట్టుకొని పరిశుభ్రంగా ఉంచుకోవాలో గదా అని భయమేస్తుంది. నా మనసును పరిశుద్ధంగా ఉండేటట్లు ఉంచుకునేటట్లు నాకు సహాయము చేయమని ఆ మహనీయుని పాదపద్మముల కడ కన్నీటితో ప్రార్థిస్తున్నాను.

పూజ్యశ్రీ మాష్టారుగారు నీవు అనుక్షణము **"మృత్యువుకు దగ్గరవుతున్నావు. మృత్యువు నిన్ను అనుక్షణమూ మింగుతుంది. కప్పను పాము మింగినట్లు. ఏ క్షణాన మింగుడు పూర్తవుతుందో తెలియదు.**

**జాగ్రత్తగా ఇచ్చిన సదవకాశం సద్వినియోగ పరచుకో, లేకుంటే బూడిదై రాలిపోతావు.**" అని ఆదేశిస్తున్నారు. వారి అమృతమయమైన సలహాలు నిరంతరం ఈ మట్టిబుర్రకు గుర్తుండేటట్లు చేయమని వారిని కన్నీటితో ప్రార్థిస్తున్నారు. ఇలాంటి మాటలు మీలాంటి వారితో చెప్పుకుంటే నాకు ఉపశాంతి, ఆనందంగా ఉంటుంది.

నమస్తే

**************** సద్గురు దేవా శరణం శరణం**************

గొలగమూడి

పూజ్యులైన లక్ష్మిగారికి గారికి పె. సుబ్బరామయ్య నమస్కారములు. మీరు పెద్ద పెద్ద మాటలతో నన్ను సంబోధించడం మానమని ప్రార్థిస్తున్నాను. సాయి స్వరూపులని ఒంగోలు వారు శ్రీ బషీర్ బాబాగారిని సంబోధించారు. ఆ రోజే శ్రీ బషీర్ బాబా గారి ఎదుట వారిని మనం అట్లా సంబోధించడం తప్పని శ్రీ మాష్టారు గారు చెప్పారు. ఇక 3 గం||లకు పైగా సత్సంగం వలే కాలక్షేపం జరిగింది. శ్రీ బషీర్ బాబా గారు కుర్చీలో కూర్చోనుంటే మాష్టారు గారు నేలపై పరచిన చిరిగిపోయిన టార్పాలిన్ పై ఆశీనులై తన వాదన సాగించారు. ఆ వాదన విన్న విజ్ఞులకు, గట్టి సాధకులకు వీనులవిందైన పండుగైంది. బాబా వెళ్ళేటప్పుడు శ్రీ మాష్టారు కనీసం నమస్కారము కూడా చేయలేదు. అక్కడున్న శ్రోతలలో వారిని కూడా ఒక శ్రోతగా మాత్రమే

భావించారు. ఆ సభలో మీరున్నారా? ఉంటే గుర్తు తెచ్చుకోండి. లేకుంటే కావాలంటే మరొక లెటరు వ్రాస్తాను.

మీ లెటరులో **గురుభక్తి కలిగి ఉండాలని, శిష్య ధర్మాలను వివరించమని** అడిగారని తలంచుచున్నారు. గురువు ఎడల భక్తి కలిగి ఉండడము గురుభక్తి. గురువు అంటే పిల్లల చేత సిగరెట్లు తెప్పించుకొని వారిముందే సిరెట్లు తాగేవారు గురువులని భావించడం పొరపాటు. ఇలాంటివే మరెన్నో చేస్తున్నారు. ఈనాటి జీతాల గురువులు. అయితే శ్రీ మాష్టారు కూడా మా చేత సిరెట్లు తెప్పించుకొని మా ముందే తాగేవారు కదా! శ్రీ మాష్టారు ఆచరించి చూపిన దానిలో కోటివంతు కాదు కదా ఇంకా తక్కువ భాగమైన ఆచరించని వారిని గురువులని తలచకూడదు. గురువంటే విశ్వచైతన్యమే తానన్న అనుభవ జ్ఞానం గల్గిన మహనీయుడు. మన శరీరంపై ఎక్కడ చీమ పారాడినా మనకు తెలుస్తుంది. అట్లాగే ఈ విశ్వంలో ఎక్కడేమి జరుగుతున్నా వారికి తెలుస్తుంది. అట్లాగే జరిగి పోయినది, ఇక జరగబోయేది తెలుస్తుంది. మన శరీరం మీది చీమను మనం వదిలించుకోవాలంటే చేతులతో అనేక ప్రయత్నాలు చేయాలి. విశ్వంలో ఎక్కడేమైనా వారి సంకల్పంతో చేయగలవారే నిజమైన గురువు. గురువులు అజ్ఞానం పోగొడతారట. ఎవరికి పోగొడతారు? నాలాగ తిని నిద్రపోయే వాళ్ళకా? తగిన విధంగా కృషిచేసి వారి కృపను పొందిన వారికి అజ్ఞానం పోగొడుతారు. అంతేగానీ అందరికీ కాదు.

రెండవ పదం - భక్తి. భక్తి అంటే ఏమిటో భగవద్గీతలో ఒక అధ్యాయమంతా అదే పేరుతో చెప్పబడింది. "అద్వేష్టా సర్వభూతానీ" - నేటి కలికాల వేషాలే గాక ఈ గుణాలు కూడా అలవర్చుకోవాలట. శ్రీ స్వామి వారు, శ్రీ సాయి, శ్రీ మాష్టారు ఈ వేషాలు వేసుకోలేదు. సంపూర్ణమైన భక్తి యోగం అంతా వారి ఆచరణలో తొంగి చూచింది. మనం ఆ భక్తి యోగాన్ని ఆచరిస్తేనే ఆ పదమునకు కొంతైనా న్యాయం చేకూర్చగలుగుతాము. ఈ ఆచరణలో నీవు బికారివి కావద్దు. నీ భావన ముఖ్యం అన్నారు శ్రీ మాష్టారు. గనుక ఎవ్వరూ భయపడనక్కరలేదు.


గనుక **నిజమైన గురుతత్వమంటే భగవంతుడేనన్నమాట**. ఈ భగవంతుని గూర్చి నిరంతర చింతన చేస్తూ మనసులోనికి చెత్తను చేరనీయకుండా జాగ్రత్త వహిస్తే ఆ విశ్వగురుడు మన మనసులో ఇంతకు మునుపే పేరుకొని యున్న చెత్తను తగలపెట్టేస్తాడు. నిరంతరం పరుగులు పెట్టి ఎక్కడెక్కడ ఉండే చెత్తనంతా పోగేసుకొని తనకు చుట్టుకోకుండా మనసు పరిశుభ్రంగా ఉంచుకొనేందుకు అనంతకోటి మార్గాలలో కొన్ని నమకము, చమకము, పురుషసూక్తము, శ్రీ సూక్తము, అన్ని సూక్తములు, మరికొన్ని పూజ, నిత్యము పారాయణ, నామస్మరణ, ధ్యానం. ఇవన్నీ ఏమి చెపుతున్నాయి? ఇవన్నీ అందుగలడిందు లేడని సందేహము వలదు అన్న ప్రహ్లాదుని వాక్యానికి ప్రతిరూపాలు. అష్టోత్తరమైనా, శతనామాలైనా ఆ విశ్వచైతన్యాన్ని వివరిస్తూ, వర్ణిస్తూ ఉంటాయి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

నిర్గుణం, నిష్కలం, నిత్యం, నిర్వికల్పం, నిరంజనం అనే ఆ విశ్వగురుని అర్ధంతో భావన చేస్తూ మనసును నిర్బంధించకుండా కదిలించడమే. కదలికే లేకుంటే గట్టెక్కామన్నమాటే. బోటురాయి మీద అద్దం పెట్టి చూడడమంటే ఇదేనని శ్రీ మాష్టారు చెప్పేవారు. గనుక గురువంటే విశ్వచైతన్యమని, భక్తి అంటే భక్తియోగ ఆచరణని తెలుసుకొని క్రమంగా అభ్యాసం చేయడమే. అలాంటి అభ్యాసానికి సత్సంగం, సద్గ్రంథ పటన ఎంతో ముఖ్యము. సత్సంగంలో మాట్లాడడం బాబా మనకిచ్చిన పని. దాన్ని చక్కగా నిర్వర్తించి బాబా గారిని మెప్పించాలి. అప్పుడే మనం "మీరెక్కడుంటే అక్కడ సత్సంగం చేయండి, అదేనాకు లక్షలిచ్చివట్లు" అన్న శ్రీ మాష్టారి మాటను మనం ఆచరించినట్లవుతుంది. నాకు వ్రాసేపని ఇచ్చారు. మీకు చెప్పేపని ఇచ్చారు. వాటిని మనం సక్రమంగా చేయడమే మన డ్యూటీ. అదే గురుభక్త., నాకు గర్వం వస్తోందేమో నేను ఆ పని చేయనులేబ్బా అనడం గురుభక్తి అవుతుందా, గర్వం మనలో చేరకుండా చూచుకోవాలి. అది ఎవరికి వారే చూచుకోవాలి. ఎదుటి వారు ఏమన్నా మనకు లెక్కలేదు.


మాష్టారు చాలా గర్విష్టి అన్నవారు లేకుండా పోలేదు, నాముందే అన్నారు. అసలు గర్వమంటే ఏమిటో ఆ అన్నవారికి తెలిసి చావదాయె! మనమేమి చేస్తాం. బషీర్ బాబా గారిని కుర్చీలో కూర్చో బెట్టి తాను చాపపై కూర్చున్నారే, అదే వారి ఆచరణలోని గర్వరాహిత్యం.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

ఒంగోలులో గాలి శేషగిరిరావుగారు ఉపన్యసిస్తుంటే, మాష్టారిని బలవంతం మీద కుర్చీలో కూర్చోబెడితే కాదనక కూర్చున్నారు. కానీ తనకు సుఖంగా ఉందని అందరితో పాటు నేలపై కూర్చున్నారు, ఆ తర్వాత. శ్రీ గాలి శేషగిరిరావు గారు చాలా గొప్ప వక్త. వేలమందిని మంత్ర ముగ్ధులను చేసే వాగ్దాటి. అలాంటి మహనీయుడు శ్రీ మాష్టారి పాదములకు నమస్కరించి మేము వాచస్పతులము మీరు అనుభవైకవేద్యులు, అని వారి పుట్టినరోజు పండుగ సభలో శ్రీ మాష్టారి పాదములకు నమస్కరించారు.

ఇట్లాగే ఆహంకారమంటే ఏమిటో, నిరహంకారమంటే ఏమిటో వారి దగ్గర నేర్చుకోవాలి. అవసరమైనప్పుడు నిర్భయంగా తగిన సమాధానం చెప్పాలి గానీ అవతలివారు అహంకారము అనుకొంటారని మాట్లాడకుండా ఉండకూడదు. ఒక అధికారితో "నేను చక్కగా నా డ్యూటీ చేస్తున్నానో లేదో నిర్ణయించే అధికారం బాబాకొక్కరికే ఉంది", అన్నమాట వారి నోటిగుండా వచ్చినప్పుడు - ఈయన చాలా గర్విష్టి అని ఆ ఆఫీసరు అనుకుంటే నష్టమేమైంది. అలా అనరనుకో (శీ మాష్టారు అన్నమాట) అప్పుడు మాస్టారు ఆ ఆఫీసరుకు భయపడినట్లే మరి. “అభయం సత్వ సంసుద్ధి:” అన్న గీతావాక్యము ఆచరించినట్లు అవుతుందా? అభయం అంటే భయం లేకుండా ఉండుట గదా! గనుక గర్వం మనకు ఉందో లేదో బాబాకు తెలుసు. సత్సంగంలో ప్రతి విషయము వివరించుకోవడం చాలా అవసరం. ఎవరైనా దానిని సవరించే స్వేచ్ఛ మనం వారికిస్తుండాలి. వారు చెప్పే

సద్భావాన్ని మనం తీసుకోగల్గాలి. మనం చెప్పేదానిలో సరైన భావం రాకుంటే సత్సంగంలోని అలాంటి వారి చర్యకు మనం అభినందించాలి. అది గర్వం లేకుండడమంటే అని నాభావం, మీరేమంటారు?

దయచేసి నన్ను సాయిస్వరూపులని సంభోదించవద్దని ప్రార్ధన.

మనందరిని సాయి అనుగ్రహించాలని ప్రార్ధన.

నమస్కారములతో

పె.సుబ్బరామయ్య,

********** సద్గురు దేవా శరణం శరణం ***********

Dear Raja,

**భోజనం చేయబోతూ కాకబలికి సమర్పించే విషయంలో మనం ఒక ముద్ద తీసి బయట పెట్టే పద్దతిలో మన భావన ఎలా ఉండాలి** అనే విషయం -"మహాత్ముల ముద్దు బిడ్డడు" గ్రంధంలో 147 వ పేజీ, పై నుండి 19వ లైను, కిందనుండి 9వ లైను.

**భోజనం ప్రతి ముద్ద నివేదనలో తీసుకోవడం. నివేదన వివరంగా మనస్ఫూర్తిగా పెట్టాలి, యాంత్రికంగా కాకుండా –**

ఇందులోని ప్రతి పదమూ చాలా విశాలమైన అర్ధంతో కూడుకున్నదే - నివేదన అంటే అన్ని జీవులలోని భగవంతునికి ముందు నివేదించాలి. ఆ నివేదన వివరంగా ఉండాలి. ప్రతిరోజు ఒకే రకంగా కాకుండా రోజుకొకటి తీసుకొని స్మరించడం- ఒక రోజు బియ్యం గింజ రావాలంటే ఎన్ని జీవుల

కృషి ఉంది అన్నీ వరుసగా స్మరించు, 2వ రోజు ఒక్కో కూరగాయ రావాలంటే, 3వ రోజు ఒక్క బొట్టు పాలూ మజ్జిగ రావాలంటే, 4వ రోజు ఒక్క బొట్టు చమురు రావాలంటే, 5వ రోజు వంట చెరకు, 6వ రోజు వంట పాత్రలు, 7వ రోజు వంట చేయుటకు సహకరించు మనుషులు, ఇతర జీవులు తిరిగి ఇదే కమంలో స్మరించు. ఆయా జీవుల రూపంలో ఉన్న పరమాత్మకు కృతజ్ఞతలు తెలపడం.

అలా ఎందుకు చేయాలి? భగవంతుని కృప పొందుట కొరకు చేయాలి. మనం చేసే అష్టోత్తరాలు, సహస్రనామాలు, రుద్రాలు అందలి నమకచమకాలు, మంత్రపుష్పాలు, సాయి హారతులు అన్నీ భగవంతుని స్మరించేందుకే. **వీటన్నింటి లక్ష్యం ఒక్కటే. అన్నింటిలో ఒకే పరమాత్మ ఉన్నాడు అని మరలా మరలా గుర్తుచేస్తుంటేనైనా, నీకు "నేను" అనే బేధ భావమనబడు అడ్డుగోడకూలి అంతటా ఉన్న పరమాత్మ భావమైన కల్గుతుందని తద్వారా రాగద్వేషాలు నసిస్తాయని.** ఎంతో లో చూపు గల మహనీయులు మార్పు కోరే మన మనస్సుకు నచ్చేటట్లు అష్టోత్తరాలను, సహస్త్రనామాలని మంత్ర పుష్పాలని, రుద్రమని, హారతులని ఏర్పాటు చేశారు. అర్థం తెలియకుండా ఎందుకు చేస్తున్నామో తెలియకుండా యాంత్రికంగా చేస్తే ఫలితం స్వల్పం. అందుకే సాయి విష్ణుసహస్రనామాన్ని అర్ధముతో స్మరించమన్నారు.

పె.సుబ్బరామయ్య.

గొలగమూడి

22-09-2000

పూజ్యశ్రీ గురు బంధువులకు పె.సుబ్బరామయ్య నమస్కారములు.

సార్! మా టేప్ రికార్డులో రికార్డింగ్ చేయడం లేదు. ఏదో శబ్దాలు వస్తాయి. యుగంధర్ టేప్ రికార్డర్ చెడి మూల పెట్టాడు. ఇప్పుడల్లా రిపేరు చేయించలేడు. ఆర్థిక మాంద్యం అలా ఉంది. రాజు టేప్ రికార్డర్ చిన్నదైనా చాలా బాగా పనిచేసింది. మీరు వచ్చినప్పుడు ఆ టేప్ రికార్డర్ తీసుకొచ్చి రెండు రోజులు ఉండేటట్లు వస్తే పని పూర్తవుతుంది.


పిల్లలందరి బాధ్యతలు తీరినా మీకు పరుగులు తప్పడం లేదు. ఈ జన్మకు మీరు బయటపడుతారనేది లేనట్లుంది. ఉన్నది పెట్టుకొని తింటూ శ్రీ స్వామి వారిని సేవిస్తూ ఇక్కడే ఉంటే ఎంత బాగుంటుంది. బాగులేకుంటే ఎవరు చూస్తారు అని అడుగ బోతారు. ఇక్కడుండే వాళ్ళందరికే మీలాగ ఆస్తిపాస్తులు, కొడుకులు, కోడళ్ళు, మనవళ్ళు ఉన్నారా? వీళ్ళందరూ ఉంటే గూడా నాగమణి గారికి ఆరోగ్యం చేకూర్చలేకపోయారు. ఈ సత్సంగాలు, సాయి పూజలు నోములు అన్నీ దేనికయ్య? లౌకిక బంధాలు అనబడే ఉచ్చులు తెంచుకొని కల్ప వృక్షం నీడ చూపడానికేనని బాగా గుర్తించండి. ఈనాడు నేను ఉద్యోగంలో ఉంటే నెలకు 14 వేలు. అదెందుకు వదులుకున్నానో మీరు గుర్తించండి. ఇక్కడ school పెట్టి సంపాదించవచ్చు కదా? జీవితాంతం సంపాదించుకోవడమే సరిపోయి ఇక వచ్చిన పని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

చేసుకునేదెప్పుడు. శ్రీ వెంకయ్య స్వామి దగ్గర కొచ్చి కాలమంతా ప్లాస్టిక్ అంగళ్ళు, హోటళ్ళు చూడడంలో ఖర్చు పెట్టినట్లుంది. మన ప్రయత్నం లేకుండా అంతా ఆయన చేస్తాడనే ది వట్టిది.

**ప్రయత్నాద్యతమానస్తు యోగీసం శుద్ధ కిల్మిష: అంటారు గీతలో, ప్రయత్నంతో సాధించు.**

స్వప్నాల గూర్చి గొప్పగా పట్టించుకోవద్దు. మేమేమి చేయాలో బలవంతాన్నైనా మాచేత చేయించండి. మీరు సర్వభూత హృదయాంతర్వర్తులు, సర్వ ప్రేరణాధికారులు గదా అని ఆర్తితో మొరపెట్టండి. స్వప్నాలు మాకు అర్ధం కాలేదని చెప్పండి. స్వప్నాల అర్ధం కాలం తెలుపుతుందనేవారు శ్రీ మాస్టారు. మీకై మీరే యోచించుకొంటే మీకే తెలుస్తుంది.

అందరమూ క్షేమం - సత్సంగం స్వామి కృపవల్ల బాగానే నడుస్తుంది. సద్గురు వాణి అనే పత్రికలు విశాఖపట్నం నుండి వచ్చాయా లేకుంటే నాకు రాయండి. సాధ్యమైనంత మంది చేత కట్టించండి.

నమస్కారములతో

పె.సుబ్బరామయ్య

********** సద్గురు దేవా శరణం శరణం ***********



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి


# సార్ సత్సంగం

Contemplation of Viswa Gurudu

అంతటా ఉండే పరమాత్మను స్మరించు తల్లీ! అంతటా ఉన్నాడు పరమాత్మ అనే దాన్ని బాగా గట్టిగా స్మరించాలి అక్కడ కూర్చొని. ఇప్పుడు నా ఎదుట ఉన్నాడు నా చుట్టూ ఉన్నాడు. నా ప్రతి కణంలో కూడా ఉన్నాడు. ప్రతి కణంలో అన్నప్పుడు ఈ ప్రతి జీవ కణంలో ఏమి జరుగుతోందో ఒక తూరి యోచించు అమ్మా నీవు బాగా! ప్రతి జీవ కణంలో కూడా నిరంతరం అగ్నిహోత్రం వెలుగుతూ ఉంటుందట. అగ్నిహోత్రం అంటే మనం తిన్నటు వంటి ఆహారము ఆక్సిజన్ తో కలసి మండాలా! ఆ మండినందు వలనే శక్తి liberate అవుతోంది. అది ప్రతి నిమిషమూ జరుగుతోంది మనకు తెలియకుండానే! అది ఎట్టాంటి మంటో చూడండి. మన కళ్ళకు కనపడే మంటా అది. కళ్ళకు కనపడదు. మంట కళ్ళకు కనపడదు. కానీ వేడి మాత్రం కనపడుతుంటుంది మన స్పర్శకు. ఈ నిరంతరం పోతూనే ఉండాలంటా ఆక్సిజన్ అక్కడకి. ఏ క్షణాన పోకుంటే ఆ క్షణాన ఆయాసం వస్తది నాకొచ్చినట్టు. కనుక ఒక్కొక్క అంశాన్ని తీసుకుని నువ్వు బాగా స్మరణ చేయి. మన చుట్టూరా ఉన్నాడు. ఎక్కడ ఉన్నాడు ఎట్లా ఉన్నాడు. నీకు నేను చెప్పబడలా! నాకంటే కొత్త ఐడియాలు నీకు రావచ్చు. అట్లా స్మరించటమే గానీ స్టీరియో టైపు అన్నమాట వెంకయ్య స్వామి అంతటా ఉన్నాడు, కుక్కలో ఉన్నాడు. నక్కలా ఉన్నాడు అన్ని జీవులలో ఉన్నాడు అనుకున్నాము కదా! అది స్టీరియో, యాంత్రికము. అట్లా కాకుండా deep









గా మనం స్మరించటం అంటే ఇప్పుడు నువ్వు నా లోపల ఉన్నావు నా బయట ఉన్నావు కదా! లోపల ఉండే దాన్ని ఆలోచిద్దాం ముందు. ఇది ఆలోచించు. తర్వాత ఇంకొక తూరి కిడ్నీస్ ను తీసుకో. కిడ్నీస్ గురించి ఆలోచించు. హృదయ స్పందన తీసుకొని ఆలోచించు. తర్వాత బయట అంతటా ఉన్నాడు. అంతటా ఉన్నాడు అంటే ఎంత చిత్రమైన వాడు కాకపోతే ఈ గాలిలో ఎన్ని వేలు కోట్లు ఉన్నాయో ఈ నిష్పత్తి వార్తలు (Cellular Signals). మన సెల్ కాల్స్ కొన్ని కోట్లు ఉంటూళ్ళమ్మా గాలిలో. కోట్లు ఉంటాయి, innumerable నెంబర్. డింగ్ డింగ్ డింగ్ మని కొడుతూనే ఉంటాయి. ఒకదానికొకటి క్లాష్ అవుతున్నాయా? ఒక్కోటి కూడా క్లాష్ అవ్వటం లేదే! ఎంత చిత్రమో చూడండి ఆయన యొక్క మహిమ. అట్లా ఆలోచిస్తూ కూర్చో! మంచి ఆలోచన అవ్వద్ది. మంచి గా పారాయణ అవ్వద్ది. ఊరికినే పిచ్చి పిచ్చిగా ఏంటంటే వెంకయ్య స్వామి అలా పోయినాడు, బాగు చేసినాడు అంటే అది ఇంతే కదా! **అసలు వెంకయ్య స్వామి ఎట్లా ఉన్నాడు? మన చుట్టూ ? అనేది ఆలోచించాలి. అది ఆలోచించటానికి నువ్వు ట్రై చేస్తే ఆయనే ఆలోచలన్నీ ఇస్తాడు. దానికి కావలసిన బుద్ధి కుశలత ఇస్తాడు. నువ్వు రోజూ కూర్చుటున్నావు కనుక ఆయన దగ్గర. ఆయన ఎప్పుడెప్పుడా బటన్ వేస్తే వెలుగుదామా అని ఉన్నాడు. నువ్వు బటన్ వెయ్యడమే తప్పక తప్పక వచ్చేస్తాడు మాట చెప్పటానికి.**


**శ్రీ సచ్చిదానంద సద్గురు భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి మహారాజ్ కీ జై**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# మహాత్ముల వాక్యాలు

చూడబడేది జడము.


చూచేది చైతన్యము.


పిట్ట చెట్టు మీద ఉన్నా చెట్టు మీద ఆధారపడి ఉండదు.

తన రెక్కల మీదే ఆధారపడి ఉంటుంది.

నీవు జగత్తులో ఉన్న భగవంతుని మీదే ఆధారపడు.

అణువుకు - తనువుకు - జగత్తుకు - కేంద్రం ఒక్కటే




**- సద్గురు సుబ్రహ్మణ్యం గారు, శ్రీ కాళహస్తి**

-



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్




శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి




ఇప్పటి మన శరీరం ప్రకృతిశక్తుల వల్లే ఇలా నిలిచి ఉంది.



**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు**